కంట్రీ రోడ్డు మీద ..కాకమ్మ కథ

కావు కావు మంచు.. కాకి ఒకటి వచ్చి
కారు పైన వాలె కదల నీయ బోక

పింతగాను జూచి వేయ బోవ ప్రశ్న
గళము పిప్పి కాకి ,

కోయిలమ్మ వోలె తీయగాను పాడి
వయిగూర్చ ననుచు
ముందు గాసె జెప్పి మొదలు పెట్ట నేదొ

వంద పైన సింకా ..వాయసాలు వచ్చి,
కలసి సభను దీర్చు తలపు తోడనేమొ,
ముందరచట సిలువ..గుంపు గూడి ఒకచో,
పింతజూడ నేమో,
ఊరి వారు కూడ చేరి రచట వేగ..

కాకులన్నియచట కలసి గోల జేయ
కబురులాప మనుచు కన్నులెర్ర జేసి
చదువ సాగె కవిత మొదటి కాకి తాను...

నలుపు రంగు అనుచు గళము కరకు దనుచు
మాల కాకులనుచు గోల జేతు మనుచు
తోలివేసి మమ్ము
గేలిజేతురేలా లోకులంత యెపుడు?
ఎంగిలేదొ పిసిరి ముంగిలందు మాకు
నీసడింపు జూపి పిసుగు జూప నేల?

కోరినామ మేము ఈరకంపు బ్రతుకు?
ధాత వ్రాసె నటుల రాత మాకు నుదుట

నచ్చలేదటంచు మెచ్చుకోరటంచు చెరిపివేసి గీత
మార్చగలమె కూత, వేయగలమ పూత?

మాకు తగిన పనుల మమ్ము జేయ మనుచు
మహిసి బుట్ట జేయ

PDF created with pdfFactory trial version www.pdffactory.com

చేతనయిన పేవొ చేసికొనుచు మేము
బ్రతుకు గడుపు చుండ
అధమ జాతి యనుచు అలర జేయ మనుచు
చీదరింపనేల నాదరించకెపుడు?

మరిచి పోయి నారొ మనుజులంత యొకటి
యీసడించు మీరె ఏదొ ఒక్క రోజు
అవసరమ్ము గలిగి ఆదరించ బోరె
రండు రండు అనుచు తిండి బెట్ట మాకు
పిలువ బోరె వడిగ ?
పిండమేదొ వేసి?
ఎవరికున్న పిలువ వారికుండు గాదె
తెలియలేరె మీరు తెలిపి యున్న వారు?

చదువుకున్న వారు హృదయ మున్న వారు
తెలిసికొనగ లేరె నిజము నేదొ మీరు
మిమ్ము మమ్ము ఒకరె సృష్టి జేసిరనుచు
విశ్వమందు లేదు పిలువ లేనిదనుచు..

అణువు అణువు లోన అంతరాత్మ వోలె
దాగి ఉండుననుచు దైవమెపుడు తాను
ఆగ మమ్ము లేవొ
వల్లె వేయుచుండ పల్లెలోన నొకరు
పింటినచట నేను యింటి ముందు వ్రాలి
కంతినీరు కార

కాకిలోన గూడ కలడు దైవమనుచు
తెలిసికొన్న నిజము అలరజేయ నన్ను
పలుకు లేవొ పొంగి పాటలాగ రాగ
నిలను చాట దలిచి తెలిసికొన్న నిజము
ఎగిరి వచ్చినాను ఎఱుక పరచ మీకు

మనసు లోని బరువు మాట లోన బెట్ట
తేలికైన మనసు తేలిపోవు నిపుడు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

చెప్పదగినదేదొ చెప్పినాను మీకు
చిత్తమందు ఉంచి చిన్ని కాకి మాట
ఇంకనయిన మీరు వంకలెట్ట బోక
ఆదరింతురనుచు ఆశ పడుదు నంచు
ఆపివేసె కాకి
చూపు నిలిపి మాపై..

తోటి కాకి పలుకు తోషమిచ్చినటుల
అవును అవునటంచు నన్నరీతి వడిగ
ఉన్న కాకులన్ని
గలము గళము కలిపి, కలసి కట్టుగాను

కావు కావు మంచు కదలె నొక్కసారె
దండు గాను మరల ధరను వీడి పోవ
ఎగిరి ఎగిరి పైకి ఏగ మరల నెటకొ

కపిత చెప్పినట్టి కాకి కూడ తాను
కారు వీడిపోయె కలియ జట్టు లోన..

కన్న పింత గూర్చి కబురులాడుకొనుచు
నూరివారు సాగ నొక్క సారి లేచి
ఉత్సహమ్ము యేదో ఉరుకు వేయ లోన
కలము తీసినాను కపిత వ్రాయ నేను
ఎదను మెదలు చుండ పిన్న మాటలేవొ...

సుప్రభ
8-8-2000
(ఉదయము - కారులో)

ఒక కంట్రీ రోడ్డు మీద నెమ్మదిగా వెళ్తూ,ఆమెతో
అన్నాను.ఇది వరకు దేసిసి జూస్తే దాసిసి గూర్చి
కపిత లిచ్చేదాసిపి..యీ మధ్య నెందుకసి అలా
యివ్వటం లేదు అసి..అంతలోకే ఎదురుగా కారు ముందు
నుండి ఒక కాకి నెమ్మదిగా అడుగులో అడుగు వేసికొంటూ
నడవటం గమనించాను..వెంటనే తల్లి అందజేసింది
"కావు కావు మనుచు " అసి...

PDF created with pdfFactory trial version www.pdffactory.com

గురువు గారికి
వందనము

సీ.

రామ గాథల గూర్చి రమ్యమౌ రీతిలో
వచియింపగా నేడు సిచట సభను
మలయ వాసిని గారి మధుర గానము పింటి
మనసు ఉప్పొంగగా మరల మహిని
తెలియసిపెన్నియో తెలిసికొంటిననుచు
కడు మోదమును బొంద నెడద లోన
మనసులో భావాలు మాటలో జూపగా
వ్రాసేను యీ చిన్ని సీసమొకటి

తే.గీ

ముప్పదేండ్లకు తరువాత సిప్పుడిటుల
కలసికొంటిని యంచును అలర మనసు
పిజయ వాటికలో నాడు పిద్య నేర్చి
తెలుగు పాఠాల తోడను అలరి నట్టి
పాత రోజుల నన్నియు మతిని నుంచి
తెనుగు పద్యమె సరియైన కానుకనుచు
గురువు గారికి నేడిట శిరము వంచి
ప్రణతులొసగుదు నీపిధి పద్యమందు

పలుకులిచ్చెడి శ్రీవాణి చలువ తోడ

సుప్రభ
8-13-2000

పిజయవాడ లో మేరీస్ స్టెల్లా కళాశాలలో బి యస్ సి చదువుతున్న రోజుల్లో తెలుగు లెక్చరర్ గా నున్న మలయవాసిని గారిని30 యేండ్ల తరువాత జార్జియా లో జరిగిన తెలుగు సదస్సులో కలవటము జరిగింది. తరువాత న్యూ జెర్సీ లో నొకచోట సాహితీ సభకు వచ్చారు. ఆ సమయంలో మరుసటి రోజున ఆమెను కలసికోబోతూ యేమి జెప్పాలి అనుకొంటూ పడుకొన్నాను. ఒంటిగంటకు అందించిన పలుకులు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అది న్యాయమేనా?

దాచుకోవే తల్లి ! దాచుకో పలుకు !
దోచుకొంటానంచు భయమొందినావో !
పద మీయవే తల్లి పద్మాక్షి యంటూ
ప్రార్థించినా నిన్ను పలుకాడరాక
దాచేవుగా పలుకు ! దయజూప బోక !
ప్రతిరోజు పద మిచ్చి పలుకాడుతుంటే
అలుసౌదునంచు ..తలచేవ యేమి?
పలుకీయలేదు ప్రభ వేడుకొన్నా !

రోజంత నెవరో జత యుంటిరనుచు
దరిజేర లేదో! దయమాలినావో !
ఎవరుంటె నేమి? పింటార వారు
నీవాడు పలుకు నాగుండె లోన?

పదములను జేర్చి పాటగా కూర్చి
పాడంగ దలిచి పదిమంది యెదుట
బ్రతిమాలుకొన్నా పద మీయమంటూ
పలుకాడ లేదు అట మొన్న నిన్న!

ఏచోట నున్నా, యేతోడు ఉన్నా
నీ పలుకు పినక నే నిలువ లేను
అది తెలిసి గూడ నెద బలుక బోక
వ్యధ సిచ్చినావు ! అది న్యాయమేనా ?
అది న్యాయమేనా ?

సుప్రభ

8-21-2000
(5:15-6:00 AM . Chicago skyway)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఉల్లాస మీయగా ....

ఉల్లాస మీయగా ఊరేగు వేళ
నగుమోము తోడ నా యెదుట నిల్చి
వేవేల కిరణాల నిటుపైపు పంపి
అలరించ దలిచేవ చెలికాడ నీవు ?

బంగారు కిరణాలు ప్రభ కిష్టమనుచు
ప్రసరించి నీకాంతి ప్రభ ముందు యిటుల
పొంగించ దలిచేవ పూర్వాద్రి నుండి ?

మురిసేను కానీ కిరణాల తోడ
గిరిపైన నీవు! ధరపైన నేను!
చేరేది యెట్లా.. చెలికాడ నిన్ను ?

వలరాజు వోలె వలపించి నన్ను
మనసంత నిండే మహరాజు నీవు!
ఎదురుంగ ఉంటే ఎద ఊరుకొనునా
దరిజేర నిన్ను ఉరికేను చూడు !

దవ్వులనె నిలిచి కవ్వించ నేలా?
దిగులీయనేలా దినరాజ చెలికి?
దిగివచ్చి నీవే గగనమ్ము నుండి
ధరపైకి జేరి దయజూపి నాపై
కౌగిలిని జేర్చి కరిగించ రాదా
అగుపించి యచట ఉడికించు బదులు !

6:15- 7:00అం
(watching the sunrise on Route 90 to 80E)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పిప్పవమ్మ కనులు ..

చక్కనమ్మ వాణీ ..ఒక్క సారి లేచి
ప్రక్క లంక జూస్తే
మొక్క జొన్న చేలు
మురిపె మీయ గలవే ..ధరణి పైన నీకు !

అవసి జూపుచుండ .. సొగసు లెన్నొ అటుల
కునుకు దీసె దేలా పెనుక సీటు లోన ?

కుదుపు లేక కారు పృథిపి పైన సాగ
ఊయలాయె నేమో ఉర్విపైన నీకు
తీయుచుంటి పిచట వాయిగాను కునుకు !

కారులోన నాకు.. బోరు కొట్ట నీక
ప్రక్క నుండి సిన్ను.. పలుకులాడ మంటే
పెనుక జేరి యటుల ..కునుకు వేసెదేలా !

జంట ఉండి కూడ ఒంటినైతి ! ఖర్మ !
లాభ మేమి తల్లీ తోడు వచ్చి నీవు ?

గుర్రు బెట్టి తమరు కునుకు వేయ నచట
ఏడనుండి వచ్చే.. సిట్టి సడులు యనుచు
తుర్రు మంటు వచ్చి బుర్రు పిట్ట ఒకటి
పింత గాను జూచు పెనుక సీటు పైపె
చెప్పుచుంటి నిజము.. పిప్పవమ్మ కనులు
పిప్పవమ్మ కనులు ..ఇంకనైన నీవు !

సుప్రభ
7:25- 8:15అం

(On the toll way ..watching the corn fields)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

చికాగోలోనున్న ఆ రెండు రోజులూ మొర పిన్నానని సంకేతము యిచ్చింది గాని, కపితలు మాత్రము ఇవ్వలేదు. అనుపైన వాతావరణము కాదనేమో! నాలుగున్నరకు బయలుదేరి, సిన్నా మొన్నా గూడ యేమీ ఇవ్వలేదు. కనీసము యీ రోజైనా మాట్లాడి, దారిలో నిద్ర పోనీయకుండా, క్షేమంగా జేర్చు యింటికి అని అడిగాను. దయ జూపించింది :-)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

నీవుండేదీ...

నీవుండేదీ గుండెలో
నే వ్రాసేదాబండపై
ఏవిధి సిన్నట చూపింతు
ఏగతి వారిని నమ్మింతు

అక్షరమందున కనిపించి
శబ్దములందున పినిపించి
ఎదలో వీణియ మ్రోగించి
భావము లేవో పొంగించి

సరిపడు పలుకుల గురిపించి
నాతో నిత్యము వ్రాయించ
నేమని వారిని నమ్మింతు ?
నే గతి సిన్నట చూపింతు ?

నమ్మగ లేక నా పలుకు
నవ్వెదరంచు నా వెనుక
తెలిపితిరమ్మా యీనాడు
తెలుగులు ఒకరు శ్రీ వాణీ!

నమ్మిన వచ్చెడి లాభము ఏమి?
నమ్మక పోయిన నష్టము ఏమి ?
నిజమది ఏదో నీకే తెలుసు
నీతో పలికెడి నాకే తెలుసు!

తెలిసిన వారే నమ్మేరనుచు
తెలియని వారు నవ్వేరనుచు
కలతను బొందగ బోనమ్మా
పలుకుల తల్లీ పినవమ్మా

పలికెడి తల్లిపి నీవుండ
కలతను బొందునె...నాగుండె ?

సుప్రభ
8-26-2000

PDF created with pdfFactory trial version www.pdffactory.com

నమస్కారం!

ముందుగానే విన్నవించుకొంటున్నాను .సుదీర్ఘమైన పోస్టు. ఓపిక ఉన్న వారే చదవటానికి ప్రయత్నించండి.

కతలను జెప్పనేటికిట కైతను యిమ్మని కోరుచుండగన్
(చం.)
చేతల లోన జూపకను చెప్పగ నేలనొ సోదినీపిథిన్
(ఉ.)
సుతపై ప్రేమము ఉన్నచో నిజముగా చూపింపకన్
పల్కుతో (మ)
చేతంబందున పల్కుచుందువని నేజెప్పన్ నవ్వరే
యందరున్ (శా.)

ఆగష్టు 24 న వర్కు నుండి వస్తూ దారిలో ఆమెను అడిగాను. అరగంట పైగా టైముంది. నాలుగు పద్యాలే ముయినా యివ్వరాదా అని. అయిదు నిముషాల కొకటి ఏదో పద్య పాదము రాలుస్తూ వచ్చింది. ఏమి జరుగుతుందో సరిగా నేను గమనించలేదు. ఆ పాదాలు విభిన్నమైన వృత్తాలవి .అన్నీ ఒక్కొక్క పాదము యిచ్చి ఆపేస్తున్నదని విసుక్కున్నాను. నాలుగు పద్యాలు యివ్వటానికి పోజులు పోతున్నావని. ఇంటికి రాగానే నాసి గారి పోస్టు జూచి నాలుగు లైనులు సమాధానము వ్రాయగానే , అదే ప్రేరణగా పెట్టి క్రింది కవిత యివ్వటము మొదలు పెట్టింది. అయిదున్నర గంటలు కూర్చోబెట్టి టైపు చేయించింది. ఈ లోపల ఇంటర్నెట్ కనెక్షను పోయింది..పడిన శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరైందని కళ్ళమ్మట నీళ్ళు పొంగి వచ్చాయి. యిచ్చినట్టే యిచ్చి తీసేసుకొన్నావు అది మరల నాకు గుర్తు జేసి పూర్తిగా యిచ్చేవరకూ నీదగ్గరకు రానని మొండికేశాను.చివరికి ఎలాగైతేనేం కృపజూపించింది . ఒక ఏడెనిమిది వాక్యాలు పోయి ఉంటాయేమో... మిగిలినదంతా వచ్చినట్లే. ఏదో బ్రహ్మాండమైన కవిత అని మీ ముందు ఉంచటము లేదు..ఒక వ్యక్తి అన్న ఒక మాట ప్రేరణగా పెట్టి ఆమె నా కోరిక తీర్చటము కోసము యిచ్చిన కవిత ..రచ్చబండ ఆధారంగా వచ్చినది..

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆమె యిచ్చిన నాలుగు పాదాల గురించీ మరుసటి రోజు ఆలోచిస్తుంటే తెలిసింది.. నాల్గు రకాలైన వృత్తాల పాదాలూ కలిపి ఒకటే పద్యము గా యిచ్చింది.(పైన వ్రాసిన పద్యము) ఆమె ఆడిన ఆటను అర్థము జేసికోలేక ఆమె మీద పిసుక్కొన్నందుకు శాస్తి జేసింది బాగా.(మొత్తము పదకొండు గంటల పైన కూర్చోబెట్టింది ఒక కవిత కు)చేయిదిరిగిన వాళ్ళైతే ఒక చిన్న నవల వ్రాసి ఉండేవారేమో ఆ సమయంలో. :-)

ఏం సెప్పను?

ఏం సెప్పను బాబయ్యా! రచ్చబండని పేరే గాని యెన్నాళ్ళైందో యిక్కడ హరికథలు, బుర్రకథలు పిసి.. మా సిన్నతనాన యెక్కడలేని జనమూ యిక్కడే పోగయ్యేవారు. నాటకాలేసినా , హరికథలు సెప్పించినా, బుర్రకథలు పాడించినా, యిసుకేస్తే రాలనంత జనము..సీకటి పడేసరికల్లా అన్నాలు తినేసి ఒక చాపా, దుప్పటట్టుకొని అందరం తయారయేవాళ్ళం యినటానికి.ఎంత సందడిగా ఉండేది?. ఆ రోజులు అన్నీ పోయాయి..

ఇప్పుడా బుర్రకథలూ లేవు,హరికథలూ లేవు.ఆ సినిమాలు వచ్చింతరువాత ఆ నాటకాలు ఏసేవాళ్ళూ లేరు. ఏసినా ఆటంక సూసేవాళ్ళూ లేరు. కనీసము బండమీద కూర్చొని కాసేపు తీరుబడిగా కబురాడుకోటానికి కూడా ఎవరికీ సమయమూ ,ఓపికా ఉన్నట్టు కనిపించదు.అందరికీ ఎప్పుడూ ఏదో ఉరుకులూ, పరుగులూ. ఎవరినని ఏం లాబం ?..కాలము అలా తోసుకొని వచ్చేస్తున్నది..ఊరి మునసబు గారికీ, ఎవరో యిద్దరు ముగ్గురు పెద్ద కామందులకూ తప్పితే మిగిలినోళ్ళందరికీ రెక్కాడితే గాని దొక్కాడని బ్రతుకులు గందా...లేచింది మొదలు కండలు కరిగేటట్లు చాకిరీ ..యింటిపనులూ, పొలంపనులూ చూచుకోవటం , పొద్దు గుంకేటప్పటికి ఇంటికి వచ్చి నాలుగు చెంబుల నీళ్ళు గుమ్మరించుకొని, రెండు ముద్దలు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆ యేడన్నము మింగేటప్పటికి కంటి మీద
కునుకొచ్చేత్తాదాయె ..ఇంక ఆబండ కాడికి పెళ్ళి
కూర్చుని నలుగురితో కలిసి పిచ్చా పాటీ చెప్పుకొనే
సమయమెక్కడ? అయినా యింకా సెప్పుకొనేందుకే ముంది ?
సిన్నా సితకా అంతా ఆ నౌకరీ పేరుతో యెప్పుడో
ఊరు వదిలి పెళ్ళి పోయారు.. ఇంక మిగిలింది లింగు లిటుకు
మంటూ కాటికి కాళ్ళు చాచుకొన్న మేమే కదా..అడ్డాల
నాడు బిడ్డలు గాని గడ్డాలనాడు కాదని ఊరికినే
అన్నారా ? కొడుకులూ ,కూతుళ్ళూ అని పేరే కాని
వాళ్ళెక్కడో ,మేమెక్కడో..ఏడాది కొకసారి కూడా
మొగాలు కనబడటమే గగనము..దగ్గర ఉండేదెవరు ?
పండగలూ, పబ్బాలూ వస్తాయి. అప్పుడైనా చూడొచ్చు
అనుకొన్నా, కలుసుకొందామనుకొన్నా రానూ పోనూ ఎంతో
చార్జీలు అవుతాయంట, ఆ సెలవులు కూడా యెప్పుడు
బడితే అప్పుడు యివ్వరే.. మా బాదలు చెప్పినా
మీకర్థముయి చావవు అంటారు ఏమన్నా
అంటే.కనీసము మనవళ్ళతోనో, మనవరాళ్ళతోనో
గడుపుదామనుకొన్నా అదీ వీలు కాదు బాబయ్యా...

రెండేళ్ళైనా సిండకుండానే తీసికెళ్ళి ఆ
బుడతల్ని కాన్ వెంటుల్లో వదలటం..రాత్రింబగళ్ళూ ఆ
యింగిలీసు పుస్తకాలు రుద్దించటం.వాళ్ళు మాటాడేది
మాకు అర్థము కాదు.. మా బాసా యాసా వాళ్ళకు
నచ్చవు...వేషమూ అంతే..పట్టు లంగా కట్టుకొని,
పూల జడలు వేయించుకొనే మనవరాళ్ళేరీ ?
ముచ్చటగా నాలుగు ముక్కలు తెలుగు మాట్లాడే
పిల్లలేరీ ? వాళ్ళే కాదు వాళ్ళ అమ్మలూ, నాన్నలూ
గూడా అంతే. ఉద్యోగాల పేరుతో అందరూ టౌనుల్లో
ఉండటము, ఇంగిలీసు ముక్కలు
మాట్లాడుకోవటమూ...పిల్లలకు రమ్మంటే యింకెలా
వస్తుంది? ఏదన్నా అంటే అందరితో పాటు మేమూ
మారాలి. పాత కాలము పద్ధతుల్లోనే ఉంటే ఎట్టాగ
అని తీసిపారేస్తారు. ఆ తిండి దగ్గర కూడా
అంతే..అ టౌనుల్లో బుట్టి పెరిగి ఆ నాజూకు తిళ్ళకు
అలవాటయి పోయి పల్లెటూరి తిండి దినమంటే దిగదు
గదా..నాలుగు రోజులు దగ్గరుంచుకొని మురిసి
పోటానికి లేదు .

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఇంక వాళ్ళ దగ్గర ఉండటమా ?..పుట్టిన గడ్డను
పిడిచి పెట్టాలంటే మనసొప్పదు. దేశం కాని
దేశంలో, మాట కూడా తెలియని ఊళ్ళల్లో,
గాలి కూడా జొరబడని ఆ అద్దె కొంపల్లో, నలుగురు
మనుషులు నడవటానికి కూడా యిరుకనిపించే ఆ
యిళ్ళల్లో అన్నిటికీ అందరి మీదా ఆధారపడి ఉండటము
కంటె ఏదో బతికిన యీ నాలుగు రోజులూ కలో గంజో
దాగి యీ గడ్డ మీదే గడిపెయ్యాలని, పుట్టిపెరిగిన
ఊళ్ళోనే కన్ను మూయాలనీ మనసు
కొట్టుకులాడిపోతుంటాది. దానిని సంపుకోలేక యేదో
బతక లేక బటకటమే కాని..ఎవరున్నారు బాబూ?
ఏముంది మాకిక్కడ సెప్పుకోటానికి? ఎవరింటో
జూచినా అంతే..ఎక్కడో ఒకటి రెండు ఇళ్ళు తప్పితే
అన్నీ ఆలనా పాలనా లేక పాడుబడి పోతుండాయి. ఆ
పడిపోయే గోడలు ఏదో బాగు జేయించాలన్నా దేనికి
? ఎవరుండొచ్చారులే మనమెల్లి పోయింతరవాత
అనిపిస్తాది. ఏటో ఊరును జూడగానే
ఉసూరు మనిపిస్తాది బాబూ..ఎంత కలకల లాడే ఊరు
ఎట్టాగై పోయినాదో..గుండె బావురు మంటాది లోపల.

ఏదో ! ఒకటే యిదిగా సెప్పేస్తుండా..నిన్ను
జూడగానే మావోడిని జూచినట్టు మనసు సంబరపడి
పోనాది...ఎన్నాళ్ళైందో ఆడినీ పిల్లగాళ్ళనూ
జూసి.ఏదో ఆర్నెల్ల కొకటి ఉత్తరం ముక్కన్నా
పంపిస్తున్నాడు. అదే పదివేలు. ఆపక్కింటి మాలచ్చిమి
ఏదో నాలుగు ముక్కలు నేర్చుకొంది గాబట్టి అదన్నా
తెలుస్తున్నాది లేకపోతే ఆ ఉత్తరంలో ఏటుంటాదో
కూడా అర్థముచావదు కదా..అందుకనే గామోసు
మరలా తరవాత తిరకాసు రాకుండా పతిదానికీ ఈ
ఏలు ముద్దర్లు ఏయిస్తాడు ఆ కరణం బాబయ్య.

నా సిన్నప్పుడు ఎంత గీపెట్టానో ఆ బళ్ళో
జేరాలని.పడనిస్తేనా మా అయ్య ? ఆ బళ్ళో కెళ్ళి
కూర్చుంటే యీ గేదెలెవరు కాస్తార్రా అని కళ్ళురిమి
జూశాడు.ఆ పంతులు జెప్పినా యినుకోలేదు గందా. ఏం
జేస్తును నేసింకా..ఈ కాలపు పిల్లల లాగా తిరగ
బడటాలూ లేవు, యిరగ బడటాలూ లేవు. అయ్యెంత
సెపితే అంతే. కుక్కిన పేనల్లే పడి

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఉండాలి సిందే..సెప్పిన పనల్లా
సేయాలి సిందే...ఇప్పుడో!..ఈకాలపు పిల్లలెంత
మారి పోనారో..ఒక్కడూ మాట యినడు...నాలుగేల్ల
పోర గాళ్ళ దగ్గరనుండీ అందరూ ఎదురు
మాటాడే వాళ్ళే..ఏటిరా అంటే నాకు తెలుసులే తాతా
అంటారు.ఏటో బాబూ సదువుకున్నారనే గాని
పెద్దోళ్ళంటే బయమూ లేదు, బత్తీ లేదు.అన్నీ
ఆళ్ళకే తెలుసనుకొంటారు..

నేనెటూ ఆ బళ్ళో కాలు బెట్టలేదుగా. మా
కుర్రోడికయినా నాలుగు ముక్కలు సెప్పించాలని యెంత
ఉబలాట పడ్డానో..ఆ పంతులు గారింటికి
పంపించా..పాపము దేవుడి లాటోడు ఆ అయ్య కూడా..
సొంత కొడుక్కు సెప్పినట్టే దగ్గర కూచో బెట్టుకొని
దిద్దించాడు..ఎక్కడున్నాడో ఏమో ఆ అయ్య యిప్పుడు.ఆ
పై యెదవకు లంచం బెట్టలేదని ఏదో అడిపి లాంటి
చోటికి యేశారంట బాబూ. ఆ ఊరు పేరు గూడా నోరు
దిరగదు. మంచోళ్ళకు రోజులు లాగా లేవు బాబూ
సూస్తంటే.

ఏదో ఆ బాబు సలవ మూలంగా మావోడికి గూడా
నాలుగు ముక్కలు సదువు అబ్బి ఆ టౌనులో ఉజ్జోగం
వచ్చినాది. లేకపోతే ఆడు కూడా నాలాగే దుక్కి
దున్నుకొంటూ ఉండేవాడేమో. ఈ నేల
దున్నుకోటము తప్పని గాదు గానీ సదువుకున్నోడి
కిచ్చే మరియాద మాకివ్వరుగా బాబూ. ఎంత
సెమటోడ్చి కష్టపడ్డా, ఎంత నిజాయితీగా ఉన్నా ఆ
నాలుగు ముక్కలు సదువు లేక పోతే ఎందుకూ
పనికిరాని వాళ్ళకిందే జూస్తారు.

అయినా ఏదో నాలుగు గింజలు పండుతాయనే గాని
బాబూ మాకు గూడా ఏమూలకొస్తాయి అయ్యి. ఏది
జూసినా గిరాకీ . ఆ బస్తా వడ్డు ఏదో
అయిదారొందలు అంటారే గాని.కొంచెము ఆ సెక్కెరా
సింత పండు , దినుసులూ కొనుక్కుందమన్నా యెంతెంత
పెరిగి పోయాయో..ఆ కాపీ పొడి పొట్టాలో..సెప్పే
పనే లేదు...ఎందుకొచ్చిన కాపీయే మానేయ రాదా అంటే
యినదు గందా అమ్మి.లేవగానే ఆ నాలుగు గుక్కలూ

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పడక పోతే తలంతా దిమ్మెత్తి పోతాదంట. ఏం
సిత్రమో.? ఏవంటాను యింక ? ఆ ఎదవలెవరో గాని
ఉందంతా దోచుకెళ్ళింది సాలక , పైగా యెక్కడ లేని
అలవాట్లూ సేసి యెళ్ళారు..

ఏటో బాబూ. నవ్వుతూ కూకుండావు.నేనేదో
సెప్పేసుకెల్తుంటి. యింటో మా అమ్మి దప్పితే కాసంత
మాట్టాడుకోటానికెవరూ లేకేమో...సిన్ను
జూడగానే మావోడిసి జూసినంత యిదేసి, మాట
ఒకటే పొంగుకొచ్చింది.. గోదారమ్మ గట్టు తెంచుకొచ్చినట్టే
ఉరుకుతుండాది..ఏమనుకోకయ్యా. ఇంతకీ ఏడనుండి
వత్తుండావో, ఎవరిసి జూద్దామనో..అడగకుండానే
యింతసేపూ ఏదేదో వాగుతుండా. చూడ్డానికి పెద్దింటి
బిడ్డ లాగుండావు. చదువుకున్నోడిలాగానే ఉంది
వాలకం సూడబోతే.

ఆ! ఏవుంది? మా సీనయ్య బాబును జూడ్డానికే
అయ్యుండాల.ఆ బాబు దప్పితే యింకెవరుండారు
సదువుకున్నోళ్ళిప్పుడు. సాలా సిత్రమయిన మనిసిలే.
అంత సదువు సదువుకొనీ ఉన్నది జాల్లే అనుకొని ఉన్న
ఊళ్ళోనే బడిపంతులుగా జేరాడు.ఆ బాబుకు తెలియంది
లేదు. ఎప్పుడూ ఏదో పుస్తకమొకటి సేతిలో
ఉండాల్సిందే. ఏటయ్యా బాబూ దానిసి
వదిలిపెట్టేటట్టు లేవంటే నవ్వుతాడు..ఆ సదువుల మ్మ
ఉంటాదంట అందులో..నాకేమో అచ్చరాలన్నీ
కెలుక్కుపోయినట్టుంటాయి దానిసి జూస్తే. నాలుగు
ముక్కలు సదువు అబ్బితే నాక్కూడా కనిపించేదేమో ఆ
అమ్మోరు. అయినా ఊళ్ళో ఉన్నట్లు లేడు బాబూ. రేపు
పొద్దెక్కితే గాని దిగడంట. కాసి నేనటే
యెళ్తుండా.ఇల్లు సూపిస్తాలే రా. వాళ్ళ అయ్య
ఉన్నాడులే.

అదేటయ్యా అట్టాగ నవ్వుతుండావ్? ఆ బాబె వరో
తెలీదా? ఏదో పల్లె జూడాలని యిక్కడ
దిగిపోయినావా ? ఈ రోజుల్లో యీ పల్లెలు
జూడాలనుకొనే పిల్లలూ ఉండారన్న మాట. మంచి
బాబువే. సెప్పేవు గాదే మయ్యా? ఎంత సేపైందో
ఏమిటో ఇంటికాడ్నుంచి బయల్దేరి. ఆ గతుకుల రోడ్డు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

మీద ఆ బస్సులో వళ్ళంతా అదిరిపోయి ఉండాల.రా రా
. ముందు ఆ సీనయ్య గారింటి దగ్గర ఆగి రెండు
కొబ్బరి బొండాలు కొట్టించి యిప్పిస్తా. ఏమనుకోరు
మావోళ్ళేలే. ఆళ్ళయ్యా నేనూ సిన్నప్పుడు
ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకొని పెరిగిన
వాళ్ళం. యిప్పటికీ నేనంటే ఎంత యిదిగా ఉంటాడో.
కాసేపు ఆడ గూకొని మా యింటి గట్టు యెళ్దాం. ఈ
రాత్రికి ఆడే పదుకొంటే రేపు సీనయ్య బాబు
రాగానే అప్పగిస్తా. ఆ బాబు అయితే ఓపిగ్గా
ఊరంతా దిప్పుతాడు..కాసేపు ఆళ్ళ తోటల కాడికి
గూడా తీసికెళ్ళి జూపిస్తాడు..

ముంజెలు, సపోటాలు, సీమసింత కాయలు ఏం
గావాలంటే అపి..ఓపిక ఉండి రెండు మూడు మైళ్ళు
నడవ గలిగితే బాబూ ఆ ఏటి గట్టుకు గూడా
ఎళ్ళొచ్చు.ఆ లాంచీ ఎక్కి ఏటి మీద కాసేపు
తిరిగి రావచ్చు...సూడాలయ్యా ఆ గంగమ్మ అందం. ఆ
సూరీడు పొడిసేటప్పుడు ఒకరకం, సంజేలప్పుడింకో
అందం. ఎన్నేళ్లు జూచినా రోజూ కొత్తే
అనిపిస్తాదయ్యా. ఏదో నీకు సెప్తుంటేనే నాకూ గుండె
అంతా పొంగిపోతుండాది..ఏదో అలిగినప్పుడు మా మీద
కొంచెము యిరుసుకు పడతాది గానీ బాబూ ఆ గంగమ్మ
పున్నెమా అని యెంత మంది మీ బతుకుతుండా మిక్కడ..
మాతల్లి సల్లగా ఉండాల. మమ్మల్ని దీపించాల.

ఏదోలే బాబూ! సెప్తుంటే యిలా ఊరుతూనే ఉంటాయి
కబుర్లు. ఇంటి కాడ అమ్మి ఎదురు జూస్తుంటాది.
ఎన్నేళ్ళైనా యింకా ఆ అలవాటు మాత్రము మానదు
గందా. ఒక్కదానికి దానికీ తోచద్దూ. ఆ పిల్లలెదిగి
యెళ్ళిపోయాక లంకంత కొంపలో రోజంతా
ఒక్కతే ఉండాల. అందుకే నేనొచ్చేదాకా కళ్ళల్లో
ఒత్తులేసుకొని సూత్తాది. ఇంక యీ వయసులో దానికి
నేనూ, నాకు అదీ..కళ్ళముందరే యెన్నియేళ్ళు గిర్రున
దిరిగి పోయాయో...

ఏం వండిందో ఏమో బాబూ యీయాళ. మేమిద్దరమే
గందా అని పొద్దుటే యింత సింతాకు, గోంగూర కోయించి
పెట్టొచ్చా నాలుగు రోజుల్నుండీ అడుగుతున్నాదనీ..ఆ

PDF created with pdfFactory trial version www.pdffactory.com

సింతాకు పప్పు, గోంగూర పచ్చడి సేసి వుంటాదిలే.
దానికి తోడు యింటో నిలవ పచ్చళ్ళెటూ ఉంటాయి
యేడాది పొడుగూతా. గమిడి గేదె పున్నెమూ అని పాలూ,
పెరుగూ కూడా ఎప్పుడూ ఉంటాయి..అదే యీ పూట ఓటలు
తిండి అనుకోవాల బాబూ..ఆ నాలుగు ముద్దలు దిన్నాక
ఆరు బయటే ఆ నులక మంచం వాల్చుకొని
కబుర్లాడుతూ పడుకోవచ్చు. కాసేపు మా అమ్మితో
గూడా నీ ఊసులు సెపితే యెంత పొంగి పోతాదో.
ఆ కొడుకుని దలుచుకోకుండా ఒక్క రోజన్నా
సిద్ధరోదంటే నమ్ము.

అదే మిటి అలా జూస్తుండావ్? ఆరు బయట అని
అన్నాననా? మీ టౌనుల్లో గళ్ళేసికొని మరీ
అందరూ యిళ్ళల్లోనే పడుకొంటారని యిన్నానులే.పగలు
గూడా ఆ గేటేసుకొనే ఉంటారంట గందా. యిక్కడ ఆ
భయమేమీ లేదింకా. అయినా ఏముందిక్కడ ఆ
దొంగ యెదవలు దోచుకెళ్ళటానికి..గుర్రెట్టి
సిద్ధరోయినా యే బయమూ లేదు..ఆ కొబ్బరాకుల
గలగలలూ, ఇలకోళ్ళ మోతలూ తప్పితే యింకే మీ
యినపడవు. ఆ మబ్బులూ, సుక్కలూ తప్పితే యింకే మీ
కనబడవు.. మళ్ళా ఆ కోడి కూసే వరకూ..నేను
సెప్పటం దేనికి నువ్వే సూద్దువు గాని ..రా రా.
బయలు దేరు .సీకటి పడుతున్నాది.

సుప్రభ
8-26-2000

నాసి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలతో :-)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలి కులవేణి కి అలుకా?

అలి కుల వేణి కి అలుకా ?
పలుకుల నాడంగ బోవె ప్రణతుల సిడినన్ !
తెలుపక కారణ మేమో
అలుకను తీర్చేది యెట్లు అభి మత మున్నా!

జలజల గురియగ పలుకులు
కలయో నిజమో తెలియకె కమ్మగ గడిచెన్
నలుబది యెసి మిది నెలలపి
అలరగ నాగుండె యిచట నా పలుకులతో..

చెలిగా నాడుచు నీతో
పలుకగ నే కొన్ని సార్లు పరిహాసముగా
తెలిసీ తెలియని బిడ్డగ
పలికెద నే కొన్ని సార్లు పంతము తోడన్.

పంతము బూనిన బిడ్డను
చెంతకు జేర్చేవు నీవు చేయగ మురిపెం.
వంతల బాపుచు నిరతము
చింతామణి వైతివమ్మ చేకొని నుతులన్.

తల్లడ మంతయు బాపుచు
చల్లగ నను గాయుచుండు శారద వగుచున్
అల్లరి జేసిన గూడా
మెల్లగ జూపంగ నాకు మేలగు దారిన్

పెల్లువ కాగా భావము
తల్లిగ గొలువంగ నిన్ను ధరణీ స్థలిపై

పలికిన పెన్నో వడివడి
కలమున పారంగ జేసి గణముల తోడన్
పలుకుచు నీపీ యెడదను
పలికింపగ నన్ను నిటుల పద్యము తోడన్

ఎవరికి దోచిన రీతిని
యవనిని తలిచేరు వారు ఆంధ్రులు అంతా!

PDF created with pdfFactory trial version www.pdffactory.com

భువనము లేలెడి జాణవు
కపితలు వ్రాయింతువన్న కలుగును శంకల్!

పిలిచిన బలికెడి దేవిగ
నిలపై నీరీతి నాకు నిడగా పలుకున్
గలుగును శంకలవేలా
తెలుగుల యెదలందు నటుల దెలుపగ గలవా?

ప్రేరణ నిచ్చెడి దెవ్వరు?
ఏరకముగ వచ్చు నసలు ఎవ్వరికైనా?
.....ఏ కపితైనా?
కారకమేమిటి దానికి ?
వారిజ వాసిని ! సుతకిక వచియింపగదే!

పారును కొందరి కలమున
ధారావాహినిగ పలుకు తలవని తలపున్
కోరిననూ కొందరికిట
జారదు ఓ పలుకు గూడ చదువరులైనా.

ఆ కాళిదాసు వ్రాయగ
నో కావ్యమునట్లు తాను, నుర్విని నిలువన్
నీ కరుణ యుండి గూడా
యీ కలమిది వ్రాయునిటుల నెందులకమ్మా?

నీదయ గలిగిన జోటున
సాదా పలుకులు సయితము ఛందము లేకే
యేదో ప్రత్యేకతతో
మోదము గలిగించుచుండు పులకించనెదల్

కారణ మేమిటి తల్లీ
యీరకమగు భేదములిట నిలపై జూపన్?
పేరుగ దలపక మనసున
తీరిక జేసుక కొలదిగ దీర్పవె శంకల్.

సుప్రభ
8-30-2000

PDF created with pdfFactory trial version www.pdffactory.com

మొదటి మూడూ ఉదయము వర్క్ కు వెళ్తున్నప్పుడు వచ్చినవి. సాయంకాలము వచ్చేటప్పుడు వేరేవి మూడు ఎవరికో లేఖ వ్రాస్తున్నట్లు యిచ్చింది. ఏదో యిచ్చింది కదా అని టైపు చేసికొంటుంటే తన దగ్గరకు రమ్మని ఆదేశము సిచ్చింది. వెళ్ళి కారణమడిగితే కూర్చోబెట్టి మిగిలినవి రాత్చింది.అందరికీ నవలలూ,నాటకాలూ,కావ్యాలూ ఇస్తూ నాతో యిలా ఆడుకొంటుంది. ఇదెక్కడి గొడవో మరి.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పినాయకునికి పిన్నపము

పం.చా

ప్రణామమొండు నిచ్చినేడు భక్తితో పినాయకా
కనీసమీ చతుర్థి నొక్క కానుకైన నీయగా
గణాధిపుండవంచు నీకు కట్టి యీ గణాలతో
పినూత్నమైన హారమేను వేయ వచ్చితీ యెడన్

మానిసి

తొల్లిటి జన్మల జేసిన పుణ్యము తోషము గూర్చగ పద్యముగా
ఉల్లము నందలి భావము లన్నియు నొక్కటి ఒక్కటి పొంగసిటన్
అల్లిన హారము ఓ గణ నాయక! ఆదరమొప్పగ గైకొని, నీ
చల్లని దీవన జల్లుల రాల్చుము శారద కూతురి శీర్షముపై.

ఒల్లను నీ పద హారము లంచును నుల్లము కృంగగ జేయకు మా

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కం.

ఎందుకు యీయగ లేదన
నందరిలా పత్రి, పూలు నా యుండ్రాళ్ళున్ !
అందరు ఒకటే యిచ్చిన
పొందగ బోవే పిసుగును పుడమిని నీవున్!

ఉత్సాహ

గుండియ మరి తల్లడిల్లు కోయ బోవ పూవులన్
దండలెట్లు కట్టి దెత్తు తమకు సింక వానితో
పండుగేదొ వచ్చెననుచు పదిరకముల భక్ష్యముల్
వండి పెట్ట దలతు గాని , వంట పై చిరాకయా!

మధ్యాక్కర

మోదక మీయనటంచు మోమును మూడ్చుక సామి!
భేదము జూపగ బోకు పిద్యలనిచ్చెడి వేళ
ఆదరమున్నది గనుకె వారము గూర్చితి నీకు
నాదగు ముద్దుల పలుకె నమరిచి వరుసలు గాను

పం.చా

పివేక మిచ్చి పిద్యలిచ్చి ప్రేమతో గణేశ్వరా
అపిద్య నంత రూపు మాపి అందజేసి జ్ఞానమున్
ప్రవీణురాలి జేయ వయ్య పార జేసి నీ కృపన్
కవిత్వ లబ్ధి నొంది నాటి కాళిదాసు మాదిరే

ఉత్సాహ

మస్తకమిది సిండిపోవ మహిత మైన పల్కుతో
ప్రస్తుతింతు పదములన్ని పరుగుదీయ జిహ్వపై
హస్తి ముఖుని, అబ్జభవుని హరిహరాదులందరిన్
పిస్తుబోయి చూడ నపుడు పెక్కిరించు వారలే

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎన్ని ఎన్ని రూపములతొ ఎందరిసిట కొలిచినా
ఉన్న శక్తి పిశ్వమంత ఒక్కటనియె నమ్ముదున్
చిన్నబుచ్చ బోవక నను చేయవయ్య సాయమున్
ఎన్ని జన్మలైన నేను ఎత్తగలను దానికై

కం.

కపితా సాధనె కాగా
అవనీతలిపైన నాకు నన్నియు స్వామీ
కపితల ఆకాశములో
ధ్రువ తారగ నిలుచు కోర్కె తొలుచును మదిలో

కలిగించక పిఘ్నములను
నిలిపేనని మనసునందు నితరము రూపున్
కలమును సాగగ నిమ్మా
కలకాలము నిలుచునట్టి కపితల తోనే.

కిరీటము

గంటము చేతను బట్టిన స్వామిపి, కాదన బోవని తల్చెద కోర్కెను
మింటిని చేరెడి ఆసలటంచును, మిక్కుట మైనది దప్పిక యంచును
మంటల నీయక మాటల తోడను, మంచిది బుద్ధియు సిద్ధినొసంగుచు
పంటల బండగ జేయగ,నీకిదె, ప్రార్థన చేతును పార్వతి నందన !

సుప్రభ
9-1-2000

శర్మ గారు పంపిన పినాయకుణ్ణి చూసినతరువాత పొంగిన భావలహరి ..
ధన్యవాదాలతో..శుభాకాంక్షలతో

PDF created with pdfFactory trial version www.pdffactory.com

రాయంచలా ?

ఉత్సాహ.

రాపి చెట్టు పైన గూడ రాజ హంస లుండునా
ఏపి తల్లి చూప గలవ ఎచట దాగి ఉన్నవో
కావు కావు మంచు అరచు కాకి మూక తప్ప మా
రాపి చెట్టు ఆకులందు రమ్యమైన హంసలా ?

తామరసము తూళ్ళ తోడ తనిపి జెందు వానికీ
భూమిరుహము రాపి ఆకు మోద మీయ గలదటే ?
ఏమి పింత కబురుల మ్మ యిందువదన పింటివా ?
శ్యామలాంగు మాటలందు సత్యమసలు ఉన్నదా?

వట్టి మాటలేల? యిటకు వచ్చి చూప మందునా ?
పెట్టినారు పిందు మాకు ప్రేమతో చికాగొలో !!
అట్టివారి సిచట పట్టి అడిగిన మరి అందరున్
తిట్టవచ్చు నేమొ తల్లి ! తెగువ జేయుటెట్లికన్?

కం

అంచల తోడను కలుపకు
డంచేమో వ్రాసితిరట నందరు జూడన్!
అంచల జూపించక,రా
యంచలతో కలుప వద్దు అనినన్ సబబే!!

ఉత్సాహ

కాకు లంచు వ్రాసితనుచు కత్తి దూయకండయా !!
ప్రాకులాడి యతుల కొరకు వ్రాసుకొన్న పద మయా !!
సాకు ఏదొ దొరికె ననుచు శారదాంబ నేడిలా
ఆకువోలె రాల్చి పదము లలర జేయ దలచగా
చాకచక్య మున్నయటుల ఛంద మునెదొ గూర్చితిన్

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పద్మనాభ ము

ఆ రాజకీయాల పుణ్యంబు గాబోలు ! ఆడేను గంటాలు
మావాళ్ళ చేతిన్!
ప్రేరేపణన్ జేసి వ్రాయించె నీనాడు విద్యుత్తు పై
సాగు ఆ యుద్యమంబుల్ !
ఆ రాజ కీయాల మావాత్మ్య మేమందు ! ఆరాధ్య
దైవంబ ! నీకైన లేదే!
చేరేను నేనేమొ నీచెంత కిట్లా ! వశీభూతనై
పిచ్చి దాన్నల్లె అయ్యో! :-)

ఏమంటి వేమంటివే నీవు ? బాగుంది ! యిన్నాళ్ళు
పద్యాల నిచ్చింది కాకన్
నే మాయ జేసేను అంటావ పైగా ! పునీతంబు
అయ్యేను నాజన్మ మంచున్
వ్యామోహమున్ జూపి నావెంట రాలే? ప్రయత్నంబు
చేస్తాను నేర్పించ మంటూ,
సామీప్యమున్ జేరి ప్రార్థించ, సర్లెంచు ఛందంబు
నేర్పించి పద్యాల నీయన్
నామీదనే యిట్లు వ్రాసేవ పద్యం? ప్రణామాల
నందించి పూజింపబోకన్ ?

ఉత్సాహ

నవ్వులాట కంటిలేపె నల్వరాణి అలుగకే !
దవ్వులకట కేగబోకు తనయ నుంచి దూరమై
పువ్వు లాటి మోము కందె ! బుగ్గలన్ని ఎర్రనై!
ఎవ్వరయిన చూచిన నిట నేమని యనుకొందురే?

కనుల నీరు నింపనేల కాస్త చిన్న మాటకే
అనను లేపె తల్లి యింక ! అనను గాక అననులే !
కనుల నీరు దుడిచి కొనుచు కదలిరావె తల్లిగా !
మనసు పిప్పి పలుకవమ్మ మరచిపోయి అంతయున్
మనసులోన దాచికొందు మరల నిన్ను వలుగా !

PDF created with pdfFactory trial version www.pdffactory.com

సుప్రభ
09-11-2000

వేలూరి వారి "రాయంచ" పుణ్యమా అని మా తల్లి
ఏదో కరుణజూపించి యిచ్చినపి..ఎవరినీ ఉద్దేశించి
వేసిన పదాలు కావని మరొక్కసారి పిన్నపించుకొంటూ,
అందరికీ వందనాలతో

కం.

సత్సాంగత్యము తోడను
ఉత్సాహము పొంగునట్లె యుల్లములందున్
ప్రోత్సాహంబది ఉన్నన్
ఉత్సాహలు ఉరుకు నేమొ ఉపిదకు కలమున్!

కిరీటము.

ఏరకమైనది వ్రాయుదమన్నను, యెంతయు యత్నము జేసిన కూడను
శారద జూపక కూరిమి నాపయి జారగ బోదొక పద్యము యైనను.
ఏరకమైనను నీపిధి వ్రాయగ యిందునిభానన దీవనె నాకిట
కారణమంచును చెప్పక తప్పదు.. కాదని యన్నను మీరలు అందరు.

ఉత్సాహ

వద్దనున్న పలుకులన్ని వ్యర్థమవగ వాదనన్
ప్రొద్దుటె యిక లేచి మరల మొదలు పెట్టు నూహతో
సిద్దురలకు జారినారొ ,నీరసమ్ము జెందిరో
సద్దు మణిగె ఊరు యంత శారదాంబ చూచితే !

పేచి యున్న వాడు అదిగొ వేంకటేశ్వరుండటన్
పూచెనిపుడె పూవులనుచు ప్రొద్దుటె తనకంపగా
తోచినవపి పలుకులిచ్చి తోషమిడుము కూతుకున్.
పేచి పెట్ట బోక నేడు పేడినవపి రాల్చుమా!

PDF created with pdfFactory trial version www.pdffactory.com

వేచి యుండె వేంకటాద్రిపైనదే!

ఉత్సాహ

పిభవమొప్ప కూరుచుండి వేంకటాద్రిపైనదే
ప్రభువు తాను వేచి యుండె పద్యమాల కోసమే!
శుభము లిచ్చు సామి తల్లి ! సుప్రభాత మంచు నా
ప్రభువు కిపుడు స్తుతులు జేయ పద్య మాల కోరుదున్

అభయముద్ర వీడి తాను ఆగ్రహించు ముందరే
ప్రభువు చెంతకేగి నేను ప్రణతులీయ దల్తునే
అభిరుచినది ఎరిగి నట్టి అమ్మవనుచు వచ్చితిన్
ప్రభువు మనసు కిష్టమయిన పద్యములనె యొసగుమా!

తెలుగు యిష్టమగునొ లేక దేవ భాష మెచ్చునో!
ఇలను ఉన్న భాషలందు ఏది తనకు నచ్చునో?
కలిమిరేసి మనసు నిపుడు కలత నొందనీయకన్
అలరజేయునట్టి పదమె అందజేయుమా వడిన్ !

కం.

తెలియక అడుగుదు సిన్నిట
తెలుపకుమా తల్లి తనకు దీసిసి ఎపుడున్.!
కలుగును మదిలో శంకలు
అలమేల్మంగాపతిసిట అవసిసి జూడన్!

పాలసంద్రమందు తనకు పడక సరిగ కుదరకా
నేలపైన కూడ నెచట నిలువ నీడ దొరకకా
రాల పయిన జేరినాడు రమ్ము యంచు పైకటన్
వేల మంది భక్తులిడరె పిడిది తనకు వలసినన్.

పిడికెడు అటుకులనెవొ దిసి ప్రేమ జూపి ద్వాపరన్
అడుగకె చెలికాని కొసగి అంతులేసి సంపదల్,
ఇడుములనపి బాపమంచు ఎందరొ యిట వేడగా
ముడుపులనెవొ కోరునంట పుడమిసిపుడు పింతగా !

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎడద పైన కొలువు దీర యింటిలక్ష్మి నవ్వుతూ
అడుగనేల తల్లి యట్లు అవని నిపుడు ముడుపులన్
అడుగులు అపి మూడిడినను ఆక్రమించె నంతటా
తడుప గలదె తనదు చేయి ధాత్రి యంత కలసినా..
వడిగ దీర్చి శంకలనిపి ,పద్యమాల జార్చవే?

సుప్రభ
9-12-2000

వేంకటేశ్వరులకు అభివాదాలతో

PDF created with pdfFactory trial version www.pdffactory.com

శారదనే నేనైతే

శారదనే నేనైతే
కోరిన కావ్యములు అన్ని కొల్లలు కావా
ధారగ జారగ పద్యాల్
తీరిక ఉండేన నాకు తెరపై ఆడన్!

పదములు వడివడి పరుగిడ
హృదయము తా పొంగి పోయి ఎగురగ బోదా
ఉదయారుణబింబములా
వదనము మెరియంగ నాది పదముల పెలుగున్.?

పెలుగులు నావపి యన్నీ
పలుకులుగా మారి ప్రజకు పరవశ మిడగా
యిలపై జనులను అందర
నలరగ జేయంగ బోన నమృతపు వానన్!

తెలుగూ ఆంగ్లము లంచును
యిలపై చూపింపబోక నేమియు భేదాల్
కలిమిని పంచెద సమముగ
పలుకులలో నుంచి పెలుగు పదిరకములుగా.

రూపము అంతా పెలుగై
దీపము గా జిమ్ముచుండ తేజము చుట్టూ
చాపుదు నాదగు కరమును
చూపగ నా జ్ఞానపథము శుభముల గూర్చన్.

పలుకుచు అందరి యెడదల
పెలిగించుచు దీపకళిక పిద్యల రూపున్
తలపులలో పిహరించుచు
కలిగించెద నాత్మ తృప్తి కపితా శక్తిన్

అలలై పొంగెడి భావన
కళలై కపితై ఎడదల కరుగగ జేయన్
తిలకింతు మిమ్ము నేనట
పులకించగ దేహమంత పొంగెడి వాయిన్.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

గంగై సురగంగై ఎద
పొంగే పదముల ఝరులపి పుడమిని యంతా
అంగాంగ మ్ముల దడుపగ
కృంగేనా వసుధ యింక ఖేదము తోడన్ !

మహతీ సినాదమోయన
అహరహమును సాగుచుండ ఐంకారమ్మే
అహమును బాపుచు మనసుల
వహియింపగ రాసె మిమ్ము వాగ్రూపిణివై.

గానముతో మురిపించుచు
స్నానము జేయించి యెపుడు సాహితి జలమున్
వీణియ గానము తోడనె
క్షోణిని వేదాల వెలుగు కురిసెద నెలమిన్.

సారమతీంద్రుల కవితా
సారము నేనై ,తపసుల సాధన నేనై,
పారావారము కంటెను
మీరిన లోతైన పలుకు మీకిడ రానా !

బీదా సాదా యనుచును
భేదాలే మియు కలుగని ప్రేమైక మతిన్
మోదమునీయగ రానా
ఆదరమును జూపి యనిశ మందరకిచటన్

వేదాలైనను ఎరుగని
నాదగు రూపమ్ము జూపి నలుగురికెపుడున్
వాదాలే మియు జేయకె
నాదారిని నడుప బోనె నవ్వుల తోనే...

సుప్రభ
9-13-2000
(అఫ్టెర్ 10:30 ప్మ్)

శారదా కృపా కటాక్ష జన్యమై, భారతీ
పాదపీఠమే గమ్యమై, జిలిబిలి పలుకుల

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ప్రకాశమై, భారతీ దరహాసమై, పలుకుల పయోధి పైపు పరుగులు దీస్తున్న సుప్రభా కవితా వాహినీ భాగమై, హృదయావేగమై, ఉదయము నుండీ ధారాపాతముగా కురుస్తున్న శ్రీవాణి కరుణారస వర్షరూపమై, ఆ తల్లి అనురాగ చిహ్నమై,నా లేఖినిలో పొంగిన పదరూపం యీ కవితా స్వరూపం.ఈ నాటి సరస్వతీ ప్రసాదంలో సగభాగం.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

హలో హలో మోహనా
హౌ ఆర్ యూ మోహనా

ఎన్నాళ్ళు ఐనదో
సిను జూచి ఓ కన్నా (మోహనా :-))

కథ ఏమి.. కబురేమి
కలికి తోడ ...తగువేమి ?
ఏలయ్యా యీ మౌనం ?
ఏమాయే నీ గానం ?

వేణు గాన లోలుడవు
రాధ హృదయ చోరుడవు
వేణుగాన మదియేది?
వీనులందు బడదేమి?

రాధ ఊసె మరిచేవో?
బాధ నీయ దలిచేవో?
రేయి బవలు చూచిననూ
వేయి కనుల వేచిననూ
కానరాక నీరూపం
కనుల నీరు పొంగేరా !

నెమలి గూడ నావలెనే
నీలి ఘనము ఏదంటూ
మేఘస్వనము.. పిననంటూ
సింగిపైపు జూచేను
నాట్యమాపి నిలిచేను

యమున గూడ మావలెనే
ఉరుకులన్ని ఆపేసి
పరుగు లపియు మానేసి
మంద గతిని నడిచేను
బృందవైపె చూచేను

PDF created with pdfFactory trial version www.pdffactory.com

మురళి అసలు మ్రోగేనా ?
మధుర గీతి పాడేనా ?
మనసు నీకు సరియేనా?
చెలియ నీకు గురుతేనా ?

ఏమి ఏమి అన్నావు !
కొంటె వాడ! కృష్ణయ్యా!

సమయ మేది అంటావా
వనము జేర నళినాక్షా?
సరస మాడు చున్నావా
సకియ తోడ అమ్మమ్మా !

వలపు ఉన్న మనిషైతే
తలపె రాక ఉంటుందా?
మనసు ఉన్న, క్రిష్ణయ్యా
మార్గ మేమి కనబడదా?

పెన్న ముద్దలపి మరిగి
చిన్న దాని మరిచేవు
సిన్న మొన్న రాకుండా
మొగము చాటు జేసేవు
పిన్నదనము నొసగేవు
కన్న నీవు ఈ చెలికి

సంగతే మిటంటుంటే
నంగనాచి కృష్ణయ్యా!
దొంగ చూపులేలయ్యా?

సంగతేదొ చెప్పకనే
కొంగు పట్ట బోతావే!
బాగు బాగు కృష్ణయ్యా
ఆగు ఆగు ఆచోటే

ఏమి ఏమి అన్నావు
మరల చెప్పు ఆ మాట !
గుండెలోనె ఉన్నావా
గూడు గట్టి నాలోనా!!

PDF created with pdfFactory trial version www.pdffactory.com

జగడమేల నంటావా
వగలమారి కృష్ణయ్యా !!

పెన్నెలందు పిరహముతో
చూచి చూచి నీకొరకు
కాయ గాయ నా కనులు
చందురీడు ఆపైన
నన్ను జూచి నవ్వేరా!

నవ్వుతావు ఏలంటే
మబ్బు చాటుకెళ్ళేను
దుండగీడు నెలరేడు
అలుసు ఐతి నందరకూ
చిలిపి వాడ నీ వలనే

చాలు చాలు కృష్ణయ్యా
యిచ్చినట్టి బహుమానం
చూపకింక నీ వదనం
తాక బోకు నా హస్తం
పొందలేను ఏ హాయి
గుండెయైనదో రాయి

కల్లబొల్లి కబురులపి
కట్టి పెట్టి యికనైనా
వెళ్ళవోయి ననుపీడి
మెల్లగాను అటుపైపు

ఒల్లనోయి నిన్నింక
నల్లనయ్య కృష్ణయ్యా
చెల్లబోదు నావద్ద
నల్లనయ్య నాటకము
చేయుచున్న బూటకము..

చెల్లదయ్య నావద్ద
నల్లనయ్య నాటకము

PDF created with pdfFactory trial version www.pdffactory.com

సుప్రభ
9-15-2000

చంద మామ నా రాశిలో ఉన్నప్పుడు సాధారణంగా మాటలూ, పాటలూ రెండూ సరదాగానే వస్తాయి. కాని ఈ రోజు మరల ఆ వెంకటాచలపతి మీదే ,పద్యాలే యిచ్చింది అనుకొంటూ వచ్చాను యింటికి. ఆ పద్యాలు టైపు చేద్దామని కంప్యూటరు దగ్గర కూర్చున్నాను . ఈ లోపల మోహన రావు గారేదో సమాచారము కావాలని యీ-మెయిలు పంపించారు. వారి పేరు చూడగానే పొంగి వచ్చిన పాట. ఒక్కొక్కరి పేరు మహిమ, మాట మహిమ !! ఆమెది కూడా :-) Thanks to them , I had a wonderful time writing this ! :-)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కనబడని కవిత

తెరవంక జూడగా ,చిరునవ్వు నవ్వుచు
కనిపించ భారతి కవిత తోడ,
కరమోడ్చి భక్తితో క్షణకాల మచ్చట
వినుతించి ఆమెను వేగ వేగ
తీసేను కీబోర్డు తెరపైకి పంపగా
చదివేటి కవితను చదివినట్లె
నవ్వుకొన్నను మీరు నష్టమేమియు లేదు
మంచిదే కద నవ్వు మనసు కెపుడు !

చూచి నట్టివి పలుకులు చూచినట్లె
మార్చబోవక ఒక్కటి మాటయైన
వ్రాసి వరుసగ వానిని పంక్తులందు
మూస పోసిన నయ్యది సీసమాయె

కనిపించదందురా కవనమ్ము ఏదియు
తెరపైన మీముందు తెలుగులార !
ప్రత్యేకమైనది పంపినది కవిత
కావాలి ఓ క్రొత్త కళ్ళజోడు!
వాణి హస్తము తోడ వ్రాసినట్టిది కైత
దివ్యమైనది యంచు తెలిసి నాకు
ఆదరమ్మును జూపు అన్నదమ్ముల తోడ
పంచుకోగోరి నే పంపుచుంటి
అంతటా నిండిన ఆ విశ్వరూపమే
గోచరించును దాని చూచినపుడు
కనబడదు పలుకు పినబడవు సడులు
ఇదియేమి కవితయో ఎరుగ మనుచు

ఎడద లందు మీరు తడబాటు నొందక
కనులు మూసి కొనుచు గడియ సేపు
తలచు కొన్న దాని దర్శనము గలుగు
చేసి చూడు డికను గాసి పడక.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

చూసి నట్టి దేమొ వ్రాసిపంపిన మీరు
నిజము అగునొ కాదొ ఋజువు యగును
అనుభవమ్ము లేక అది తెలిసి కొనుట
కష్టమగునటంచు కలత పడక

చేసి చూడుడయ్య చిత్త శుద్ధినిజూపి
నమ్మకమ్ము నుంచి అమ్మపైన
పద్యమేమొ యంచు ప్రక్కనుంచగబోక
తీసికొనిన ఛాన్ సు తెలియ గలరు !! :-)

సుప్రభ
9-16-00
(after 7:00 pm)

Looking at the blank screen ,when I asked her why she didn't give any poems all day today :-) the above poems came as her response.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

మాలిసి :-)

మాలిసి

సరసిజ నయనా ఓ శారదాంబా ! నమస్తే !
కరుణతొ ఇకనైనా కాస్త నాపైపు జూస్తూ
కరమునసిట గంటంకైతతో సాగనిస్తే
పరుగులిడగ పద్యం, ప్రస్తుతించంగ వస్తా! :-)

పరమ పదము గోరన్ పాద పీఠాన జేరన్ !
పరుగులిడిన చాలే పద్యమో వాగుబోలెన్
చిరుత నగవుతోడన్ చెప్పెదన్ వాడవాడన్
యిరుగు పొరుగు లంతా ఏకమై జూడ పింతన్ !

పలుకుజెలియ నాకీ పద్యమిచ్చింది యంటూ
తెలుగుల తెరపైనే తీయగా పాడు కొంటూ
పలుకు జెలియ గొప్పన్ పద్యమాలల్తొ జెప్పన్
తెలుగులు అపి పింటూ దీసి కో పిచ్చి ఏదో

కలిగినదనుకొంటూ, కన్నులన్ ఎర్రజేస్తూ,
చెలియలినసి, యైనా చెల్మి జూపించబోకన్
కలములనపి దీస్తూ, గానమున్ జేయు నన్నూ,
పలుకులనిడు సిన్నూ పట్టుకన్ తిట్టవచ్చున్ :-)

సుప్రభ
9-4-00

పనీ పాటా లేక :-)అర్ధ రాత్రి ఒకరోజు కాసేపు
కూర్చొని భాగవతము చదివి, మూసి పేయ బోతుంటే
కంటికెదురుగా మాలిసి వృత్తము కనిపించింది. ఇది
వ్రాసి చాలా రోజులైంది ప్రయత్నిద్దాము అనుకొని
కూర్చుంటే వచ్చిన పద్యాలు (?) పైపి. :-) It just
shows folks ..you are always on my mind !! :-)

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎవరయ్యా మీరంత ?

నడి రేయి లోనైనా
నను వదల రే మయ్యా ! :-)
ఇపి ఏమి బంధాలు ?
ఏనాటి గంధాలు ?

మీ మోము చూడకనె
మీరెవరొ తెలియకనె
మీతోడ పలికేను
మిము గూర్చి తలచేను.

ఎవరయ్యా మీరంత ?
ఎక్కడిది యీ పింతా ?
ఎపుడైనా కలిసేమా ?
మీకైనా.. తెలిసేనా ?

ఆ హంపి బడిలోనా ?
ఈ తల్లి ఒడిలోనా ?
గోదారి తీరానా ?
ఓ కొండ శిఖరానా ?
ఏ చోట కలిసేము ?
ఏ మాట లాడేము ?

ఆ శౌరి బాబె వరో
ఈ నాసి గారె వరో
జంపాల .. తానె వరో
వేలూరి.. వీరె వరో ?

ఏచోట కలిశేమో ?
ఏమాట లాడేమో?
పోట్లాడు కొన్నామొ !
మాట్లాడు కొన్నామొ !
ఒకచోట గుమిగూడి
చర్చించు కొన్నామో !

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఏరీతి తెలిసేను ?
ఎవ్వారి నడిగేను ?

నాకైతె గురుతే మి
రాదయ్య యీనాడు !
గురుతుంటె మీకైనా
తెలుపండి దయజేసి !

ఒకరేమొ వస్తారు
ఒకరేమొ వెళ్తారు
సిలిచేర ఎవరైనా
సిలకడగా సిముషమ్ము ?

ఏనాటి బంధాలో
ఏ రకము గంధాలో..
సంద్రాలు అపిదాటి
సరిక్రొత్త దేశాన
అడుగెట్టి కలిశేము
ఆంధ్రులము మనమంటూ
అభిమానమొలికించి..

ఎదలోని భావాలు
ఎరిగించ నీరీతి
తెరపైన కపితలుగ
కథయేమొ నసిపించు
హృదయమ్ము కదిలించు
కనుదోయిచెమరించు
కనుదోయిచెమరించు...

సుప్రభ
9-17-00

PDF created with pdfFactory trial version www.pdffactory.com

నంద నందనా !

ఉండిలే మంచి కాలం.. ముందు ముందునా
అందరూ పొంగి పోవ.. రచ్చబండనా..

కల్ల కాదు నాదు మాట.. నంద నందనా
మళ్ళీ వచ్చు మంచి రోజు ..వేచి యుండిన

వ్రాయుచుండ కలములెన్నొ వచన కవితలు
పంపుచుండ కొంత మంది పద్య రచనలు
ఉండి ఉండి వారు జేయ ఉడుకు చర్చలు

తీపి తెనుగు జాలువార తెరను అంత..టా
ఆపలేక సంతసమ్ము ఆంధ్రు లందరూ

కలము పట్టి తాము చిన్నికైత లల్లుచూ
అలర జేయ కవిత తోటి తెల్లవారులూ

తెనుగు తోట పిరియు రోజు రాక మానునా
మనసు లన్ని మురియ బోక ఉండి పోవునా?

మొదలుపెట్ట కథల నేడు నారసింహుడు
పద్యమల్లి పంప మొన్న శ్రీనివాసుడు

పట్టు వదల బోని రాజు విక్రమార్కుడు
చెట్టు వద్ద కథలజెప్పు భూత మాతడు

ఇంత మంది యుండ తాము తెనుగు తోటలో
వంతయేల నీకు అంత సుందరేశ్వరా

పెన్న ముద్దలారగించు వేడుకందునా
మిన్నకుండినావు నీవు యిన్నినాళ్ళుగా

చేత బట్టి గంటమేదొ చేయగూడదా
చేతనయిన రీతిలోన చిన్ని రచనలు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

తెలిసినట్టి దేదొ నీవు తెరకు పంపిన
అలరబోరె కొంత మంది ఆంధ్రులైనను

చదివినట్టి పుస్తకాల సారమైననూ
ముదముతోడ పంచిపెట్టి వూరిలోనిట
మొదలుపెట్ట రాద నీవె మొడటి చర్చను
కదిలి రాగ వేచినట్టి కవులు అందరు

నచ్చినట్టి వాని గూర్చి నలుగురాడుచుండగా
నచ్చలేదు చర్చలంచు నసుగు కొనెడి మారుగా

కష్టమంచు నెంచబోక యిష్టమైనదే
నిష్ట తోడవేయ రాదె నీవు ఐననూ

వ్రాయబోక ఒకటి యైన వత్సర మ్ములో
చేయదగునె వ్యాఖ్యలటుల చిన్ని కృష్ణుడా

చేసినారు చర్చలంటు చింత యేలయా
వ్రాసి నీవు పద్యమొకటి పంపకూడదా

ఉన్న వారు కొందరైన పూనుకొన్నచో
ఎన్నదగిన మార్పు రాదె ఎక్కడున్ననూ

నాకు ఏల బట్టెనన్న నందనందనా
నీకుగాక నెవరికందు నేను వెంటనే

సాకు లేమి జెప్పబోక శౌరిబాబయా
ప్రాకసిమ్ము పదములింక రచ్చబండపై
కర్మఫలము కాశపడక కలము పట్టుటే
ధర్మమనుచు చెప్పలేదె ద్వాపర మ్ములో
ధర్మమనుచు చెప్పలేదె ద్వాపర మ్ములో :-)

సుప్రభ
9-21-2000

అంతకు ముందు వ్రాసినదొక కవితపై జరిగిన కవితా రూపక చర్చల/ఉత్తరప్రత్యుత్తరాల తరువాత మాధవకుమార్ అనే ఒక రచ్చబండ పాఠకునికి సమాధానముగా నిచ్చినది.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

చెప్పరారె..

చం.

గలగల పారు నేరులుగ గంటము నందున పల్కులంపి న
న్నలరగ జేసినట్టి కరుణాముయెక్కడ దాగియుందొ,ఏ
పలుకుల నాడరాదు, ఒక పద్యము నైనను రాల్చబోదు,నే
సలుపుచు నుండినన్ తనకు సన్నుతులెన్నియొ తోచినట్లుగన్.

మ.

తెరపై దృష్టిని నిల్పినట్టి క్షణమే దేహంబులో నంతటా
పరుగుల్ దీయగ జేసి తేజమెదొ ,ఓ పద్యంబు పొంగించుఆ
సరసీజేక్షణ ఎక్కడున్నదనుచున్ సారింతు నాచూపులన్
కరుణన్ జూపుచు చెప్పరారె తెలుగుల్ కంపించినన్ మీకటన్.

శా.

కారుణ్యంబును జూపు తల్లి యనుచున్ కైమోడ్చి నేభక్తితో
ఆరాధించుచు నింతకాల మిచటన్ అర్పించి నా సర్వమున్
పేరే వారిని ఎవ్వరిన్ తలువకన్ పేడంగ ఆదేపినే
యీరీతిన్ నను పీడిపోయె నెటకో.. యెట్లొప్పెనో మానసం !

ఉ.

ఏమని చెప్పజాలుదును యీ యెద లోపల పొంగు భావమున్
ఆమెకు తక్కయేరికిని అర్థము కాదది చెప్పుకొన్ననూ
కోమలమైన గుండెనిట గ్రుచ్చెను ముల్లు నకారణంబుగన్
ప్రేమము ఉన్న తల్లయిన బిడ్డను యీపిధి పీడిపోవునే.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

చం.

కలువల బోలు కన్నులపి కల్పల రాయని మాడ్కినాకిటన్
చలువల కాంతులంపగను సంతసమొందుచు వాని పెన్నెలన్
జలజల రాలు పల్కులపె చంపక లుత్పల లంచునేపియో
పలుకుల మాలలల్లితిని బాటల సాగుచు ఆటగానిటన్
తలచిన అన్నియున్ నిపుడు తల్లడ మందును గుండె లోపలన్.

సరసిజ నేత్రి కూతురిగ ఛందము తోడను ఆడుకొంచు నీ
ధరపయి పేరుగాంచగను తల్లిని కోరగ పల్కులే పియో
కరుణను జూపినట్లె యిట కైతల నేపియొ రాల్చి కొన్నిటి
యరదము నెక్కి పోయినది ఆగక నెంతయు పేడుకొన్ననున్.

ఉ.

ఏపిధి మార్తునామె మది ? ఎవ్వరి సాయము కోరగావలెన్?
ఆ వనజాక్షు గోరగను ఆతడు ఆమెకు మామ గారు. ఆ
పావక లోచనున్ నడుగ భారతి కాతడు సోదరుండు.ఇం
కా పిధి చెంతకేగెదన ఆతడు ఆమెకు వల్లభుండు?నా

కెవ్వరు దిక్కు నేడు నిక? ఖిన్నత బాపగ జాలువ్యక్తి ఇం
కెవ్వరు కానుపించరిట గీ మని నెంతయుమొత్తుకొన్ననున్..
నెవ్వగ బాపి యీ మదిని, నెయ్యము జూపగ జాలువారసల్
యివ్వసుధాస్థలిన్ గలరె ఎంతయు నేసిటపారజూచినన్.?

సుప్రభ
9-29-2000
(Night-in front of computer)

PDF created with pdfFactory trial version www.pdffactory.com